క్లుప్తంగా

పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ బహూకరణ



కంప్యూటర్ అందజేస్తున్న హనుమారెడ్డి

నడిగూడెం : మండలంలోని కాగితరామచంద్రాపురం ఉన్నత పాఠశాలకు గురువారం జిల్లా రిటైర్డు విద్యాధికారి హనుమారెడ్డి రూ.50 వేల విలువైన కంప్యూటర్, ప్రింటర్‌ను బహూకరించారు. మాజీ సర్పంచ్ మంచికంటి వెంకటరెడ్డి, సహకార సంఘం చైర్మన్ గోసుల రాజేష్, ప్రధానోపాధ్యాయుడు కొల్లు నాగేశ్వరరావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు కొల్లు రామతులసి, విద్యా కమిటీ చైర్మన్ గోపమ్మ, నాగిరెడ్డి లింగారెడ్డి, వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నోట్ బుక్స్, ప్యాడ్లు పంపిణీ



నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న నాగరాజు

మునగాల : మండల కేంద్రంలోని హరిజన కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 40 మంది పేద విద్యార్థులకు గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చింతకాయల నాగరాజు నోట్ బుక్స్, ప్యాడ్లు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు అరుణ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన మొలుగూరి శ్రీను –మంగమ్మ దంపతుల కుమారుడు తేజ గత పక్షం రోజుల క్రితం తీవ్ర అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గురువారం ముకుందాపురం గ్రామానికి చెందిన పందిరి ఫౌండేషన్ సభ్యుడు, ఎన్‌ఆర్‌ఐ నకిరేకంటి సత్యకిరణ్ లండన్ నుంచి పంపిన రూ.ఐదువేల ఆర్థికసాయాన్ని ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పందిరి నాగిరెడ్డి, గౌరవ సలహాదారుడు ఎస్ఎస్‌రావులు బాధితుడి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు ఓరుగంటి రవి, సైదులు, శ్రీకాంత్, ఉపేందర్, యూసఫ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రెయిన్ సిమెంట్స్ పరిశ్రమ 38వ వార్షికోత్సవం



మొక్కలు నాటుతున్న పరిశ్రమ అధికారులు, విద్యార్థులు

మేళ్లచెరువు : మండలంలోని రామాపురం పరిధిలో గల రెయిన్ సిమెంట్ పరిశ్రమ 38వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమ పరిధిలోని ప్రియా ఇంటర్‌నేషనల్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి పరిశ్రామ అధికారులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్లాంట్ జనరల్ మేనేజర్ సీతారామిరెడ్డి, డీజీఎం వెంకటేశ్వరరావు, జీవీకే ప్రసాద్, ఎన్‌వీకే స్వామి, ఉద్యోగులు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



గుర్తుతెలియని మృతదేహం

హుజూర్‌నగర్ (చింతలపాలెం): చింతలపాలెం మండలం వెల్లటూరు గ్రామ శివారులో పులిచింతల వెనుక కృష్ణానది జలాల్లో గురువారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. స్థానికులు మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ సైదిరెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సదరు వ్యక్తి మృతిచెంది రెండు, మూడ్రోజులు అయ్యి ఉండవచ్చని ఎస్ఐ తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన వారు చింతలపాలెం పోలీస్ స్టేషన్‌లో లేదా 8712686047 నంబర్‌ను సంప్రదించాలని ఎస్ఐ సూచించారు.

పదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థికి ప్రోత్సాహకం

కోదాడరూరల్ : మండలంలోని కూచిపూడి జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలో స్కూల్ టాపర్‌గా నిలిచిన విద్యార్థికి గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కూచిపూడి మాజీ ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావు రూ.5వేల నగదు ప్రోత్సాహకం అందజేశారు. అదేవిధంగా క్రీడా పోటీలకు బహుమతులు ఇచ్చారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, పలు సంఘాల ప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. గ్రామాల్లో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

– సాక్షినెట్‌వర్క్



హుజూర్‌నగర్ : ఆర్డీఓ కార్యాలయంలో జాతీయ జెండా ఎగుర వేస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు, పాల్గొన్న అధికారులు, సిబ్బంది



కోదాడ : కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి, పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు



హుజూర్‌నగర్ : మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి



నేరేడుచర్ల : జాతీయ జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్



మఠంపల్లి : జాతీయ జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ మంగారాథోడ్, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు



హుజూర్‌నగర్‌రూరల్ : వేపలసింగారంలో జెండా ఆవిష్కరిస్తున్న ప్రత్యేక అధికారి డాక్టర్ శ్రీనివారెడ్డి



హుజూర్‌నగర్ : క్రీడల విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శ్యాంశ్రీ



మఠంపల్లి : మట్టపల్లిలోని వేదపాఠశాలలో జాతీయ గీతం ఆలపిస్తున్న విద్యార్థులు



అనంతగిరి : జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ హిమబిందు



కోదాడరూరల్ : ఎంపీడీఓ కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, అధికారులు



పాలకవీడు : జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ లక్ష్మీ



హుజూర్‌నగర్ : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేసి వందనం చేస్తున్న నాయకులు



నడిగూడెం : జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ సరిత



మునగాల : తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ ఆంజనేయులు



చిలుకూరు : తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ధృవకుమార్



మోతె : ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న మండల ప్రత్యేక అధికారి సీతారాంనాయక్

తపాలా కార్యాలయానికి రాష్ట్ర స్థాయి అవార్డు



అవార్డు అందుకుంటున్న నేరేడుచర్ల పోస్టల్ అధికారులు

నేరేడుచర్ల : మెయిల్స్ డెలివరీ, స్పీడ్ పోస్టులో ఉత్తమ సేవలందించినందుకుగాను నేరేడుచర్ల తపాలా కార్యాలయానికి రాష్ట్ర స్థాయి అవార్డు దక్కింది. ఈమేరకు గురువారం చీఫ్ పోస్టుమాస్టర్ డాక్టర్ పీవీఎస్ రెడ్డి ఇన్‌చార్జ్ పోస్టుమాస్టర్ దయాకర్‌కు అందజేశారు.

ఎమ్మెల్యే పద్మావతి పరామర్శ



వెంకయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

అనంతగిరి : మండలంలోని అమీనాబాద్ గ్రామంలో గురువారం జరిగిన బొడపుడి వెంకయ్య సంతాపసభలో కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్య చిత్రపటానికి పులామాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, బుర్ర పుల్లారెడ్డి, బుర్ర ప్రమోద్‌రెడ్డి, బాబునాయక్, గుర్రం వెంకటరెడ్డి, బోడపుడి లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

లింగయ్య మృతి బాధాకరం

మోతె : బీఆర్ఎస్ పార్టీ మోతె మండల అధ్యక్షుడు శీలం సైదులు తండ్రి శీలం లింగయ్య మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మోతె మండలంలోని నర్సింహాపురంలో లింగయ్య మృతదేహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. బీఆర్ఎస్ మండల నాయకులు ఆరె లింగారెడ్డి, ఏలూరి వెంకటేశ్వరరావు, చింత కవిత, ఝాన్సీ శంకర్, పాల్గొన్నారు.

సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న చైర్మన్, తదితరులు

కోదాడరూరల్ : రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రభుత్వం రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం కోదాడ పీఏసీఎస్ కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. సీఈఓ మంద వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ బుడిగం నరేష్ డైరెక్టర్లు గోబ్రా, చంద్రమౌళి, పార్వతి, రమాదేవి, రైతులు బెజవాడ రామకృష్ణారెడ్డి, రాములు, కోటయ్య, సత్యనారాయణ, ఉపేందర్ ఉన్నారు.

నీటిని విడుదల చేయాలని ఆందోళన



వల్లాపురం వద్ద పాలారం మేజరు కాల్వలో నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

నడిగూడెం : మండలంలోని సాగర్ ఎడమ కాల్వకు అనుసంధానంగా ఉన్న పాలారం మేజర్ కాల్వకు నీటిని విడుదల చేయాలని గురువారం వల్లాపురం వద్ద సీపీఎం నాయకులు, రైతులు గురువారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. పాలారం మేజరు కాల్వలో నిలిబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సాగర్ ప్రధాన కాలవ్కు నీటిని విడుదల చేసి రోజులు గడుస్తున్నా నేటికీ పాలారం మేజర్ కాల్వకు నీటిని విడుదల చేయకపోవడం అన్యాయమన్నారు. నీటిని విడుదల చేయకపోవడంతో వల్లాపురం, త్రిపురవరం, రంగయ్యగూడెం, చనుపల్లి, పాలారం గ్రామాల రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు సైదా హుస్సేన్, ఖాజామియా, జానిమియా, అనీఫ్, తదితరులు పాల్గొన్నారు.

మంచం పట్టిన జానకీనగర్

- డెంగీ కేసుల విజృంభణ
- వైద్యం శిబిరం ఏర్పాటు చేయాలని జ్వరపీడితుల వేడుకోలు





ఇంటి వద్ద చికిత్స పొందుతున్న జ్వరపీడితులు

చిలుకూరు : మండలంలోని జానకీనగర్ గ్రామం విషజ్వరాలతో మంచం పట్టింది. గత పదిహేను రోజులుగా గ్రామంలో 100 మందికి పైగా డెంగీ కేసులు నమోదు అయినట్లు సమాచారం. కొందరు కోదాడలోని పలు ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స పొందుతుండగా, పలువురు ఇంటి వద్దే చికిత్స పొందుతున్నారు. గ్రామంలో ప్రస్తుత వర్షాకాలంలో గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టకపోవడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దోమల నివారణకు కనీసం మందు పిచికారీ చేసిన దాఖలాలు లేవని అంటున్నారు. జిల్లా వైద్యాధికారులు స్పందించి వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్యసాయం అందించాలని కోరుతున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

మఠంపల్లి: మండలంలోని బక్కమంతులగూడెం శివారులో గల పల్లె ప్రకృతి వనం వద్ద గురువారం అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతిచెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మఠంపల్లి మండలం చౌటపల్లికి చెందిన ఐతగాని నాగార్జున(34) మైహోం సిమెంట్స్ పరిశ్రమలో వెల్డర్‌గా పనిచేస్తున్నాడు. అతడు ఈ నెల 13వ తేదీ ఉదయం బైక్‌పై విధులకు వెళ్లి తిరిగి ఇంటి చేరుకోలేదు. బక్కమంతులగూడెం గ్రామ శివారులో నాగార్జున అనుమానాస్పద స్థితిలో మృతిచెంది ఉండటాన్ని గమనించిన చిట్యాల వీరారెడ్డి అనే రైతు మృతుడి తండ్రి ఐతగాని కొండలుకు, పోలీసులకు సమాచారమిచ్చాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి ఎడమ కాలుకు, మర్మాంగాల వద్ద గాయాలున్నాయని, బైక్ పైనుంచి పడి గాయపడినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైనట్లు ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

హుజూర్‌నగర్ : కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య అన్నారు. సీఐటీయూ పిలుపులో భాగంగా హుజూర్‌నగర్‌లో బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం వరకు జన జాగరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వేణు, జయకృష్ణ, రాములు, వెంకన్న, రాంబాబు, నరేష్, సైదులు, వీర నాగేశ్వరరావు, మధు, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంతాచారికి ఘన నివాళి



శ్రీకాంతాచారి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి జయంతిని గురువారం హుజూర్‌నగర్‌లోని ఇందిరా సెంటర్‌లో విశ్వబ్రాహ్మణ, కార్పెంటర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ, కార్పెంటర్ల సంఘం, శ్రీకాంతాచారి అభిమానులు చేపూరి నరసింహచారి, రాగి శ్రీనివాసాచారి, గోదూరు బ్రహ్మచారి, ఉపేంద్రాచారి, నాగాచారి, వీరాచారి, శ్రీనివాస్‌చారి, ఏ.శ్రీనివాసచారి, శ్రీపాది రంగయ్య, మంగాచారి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాల శ్రీనివాస్, బొడ్డు గోవిందరావు, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, కృష్ణ, సైదా, పుల్లయ్య, రవినాయక్, పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు బోనాలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాలపురంలో గురువారం ముత్యాలమ్మ పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో తరలివెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ శాసనాల నాగసైదయ్య, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

ఉత్తమ అధికారులకు అవార్డులు



కలెక్టర్, ఎస్పీల నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న సీఐ చరమందరాజు



ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎంపీఓ పాండురంగన్న



ప్రశంసాపత్రం అందుకుంటున్న తహసీల్దార్ ఆంజనేయులు



ప్రశంసాపత్రం అందుకుంటున్న ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఆంజనేయులు



ప్రశంసాపత్రం అందుకుంటున్న స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ సురేష్

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ సీఐ చరమందరాజుకు ఉత్తమ ఉద్యోగి అవార్డు లభించింది. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్‌లు ఆయనకు ఈ అవార్డు, ప్రశంసాపత్రం అందజేశారు. ఇదిలా ఉండగా హుజూర్‌నగర్ స్పెషల్‌బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ గంట సత్యనారాయణకు కూడా ఉత్తమ ఉద్యోగి అవార్డు, ప్రశంసాపత్రంను జిల్లా కలెక్టర్, ఎస్పీలు అందజేశారు. దీంతో వారికి పలువురు అభినందనలు తెలిపారు.

ఎంపీఓ పాండురంగన్నకు అవార్డు

కోదాడరూరల్ : కోదాడ ఎంపీడీఓ కార్యాలయంలో పనిచేస్తున్న ఎంపీఓ పాండురంగన్న ఉత్తమ ఎంపీఓగా ఎంపికయ్యారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ చేతుల మీదుగా ఆయన ఉత్తమ అధికారి అవార్డు అందుకున్నారు. కోదాడ ట్రాఫిక్ స్టేషన్‌లో పనిచేస్తున్న హోంగార్డు ఏడుకొండలు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

ఉత్తమ తహసీల్దార్‌గా ఆంజనేయులు

మునగాల : మునగాల తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపికయ్యారు. గురువారం సూర్యాపేటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆయన ప్రశంసాపత్రం అందుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఆయనను ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, అధికారులు, ప్రజాప్రతినిధులు సత్కరించారు.

ఉత్తమ వైద్యాధికారిగా శ్రీశైలం

మండలంలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న వైద్యాధికారి డా.శ్రీశైలం జిల్లాలో ఉత్తమ వైద్యాధికారిగా ఎంపికయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. అదే విధంగా ఇదే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జగన్నాథపురం గల ఆరోగ్య ఉప కేంద్రంలో రెండవ ఏఎన్‌ఎంగా విధులు నిర్వర్తిస్తున్న మిడిసినమెట్ల నర్సమ్మ ఉత్తమ ఏఎన్‌ఎంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎంపిక

చిలుకూరు : చిలుకూరు, బేతవోలు గ్రామాలు ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపికయ్యాయి. ఈ సందర్భంగా గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయా గ్రామాల కార్యదర్శులు షరీఫ్‌వుద్దీన్, సత్యనారాయణలు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశాంసాపత్రాలు అందుకున్నారు. అదేవిధంగా మండల స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ జిల్లాలో ఉత్తమ పోలీస్‌గా ఎంపికై కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ప్రశాంసపత్రం అందుకున్నారు.

ఉత్తమ ఎంపీఓగా ఆంజనేయులు

మోతె : మఠంపల్లి మండల ఎంపీఓగా విధులు నిర్వర్తించి, ఇటీవల బదిలీపై వచ్చి మోతె మండల ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా పనిచేస్తున్న ఆంజనేయులు ఉత్తమ ఎంపీఓగా ఎంపికయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పెరేడ్ గ్రౌండ్‌లో గురువారం నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్‌పవార్ చేతుల మీదుగా ఆయన ప్రశంసాపత్రం అందుకున్నారు.